

నల్లగొండలోని నివాసంలో తల్లితో కలిసి టీవీ వీక్షిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

# ఫుల్ బిజీ నుంచి కాసేపు సరదాగా

- కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యేలు

సూర్యాపేట, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల నేపథ్యంలో దాదాపు 50 రోజుల పాటు అధికారిక కార్యక్రమాలతో పాటు ప్రచారాల్లో బిజీగా గడిపిన జిల్లాలోని నలుగురు ప్రజా ప్రతినిధులు శుక్రవారం పూర్తి విశ్రాంతి తీసుకున్నారు. ఇంట్లోనే ఉండి కుటుంబంతో సరదాగా గడిపారు. అలాగే వచ్చిన పార్టీ శ్రేణులతో మాట్లాడారు. రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూర్యాపేట పట్టణంతో పాటు ఆత్మకూర్.ఎస్ మండలం కోటపహాడ్‌లో రెండు కుటుంబాలను పరామర్శించారు. రోజంతా క్యాంప్ ఆఫీసులోనే ఉంటూ కుటుంబ సభ్యులు, సన్నిహితులతో ఉల్లాసంగా గడిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పోలింగ్ ముగిసిన తర్వాత నల్లగొండలోని తన నివాసానికి కుటుంబ సమేతంగా వెళ్లి రోజంతా అక్కడే గడిపారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజక వర్గ వ్యాప్తంగా వచ్చిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం కుటుంబ సమేతంగా హైదారాబాద్‌కు వెళ్లారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఇంట్లో కుటుంబంతో గడిపారు. నియోజక వర్గంలోని పార్టీ శ్రేణులను పిలిచి ఓటింగ్ సరళిపై చర్చించారు.

# తుంగతుర్తి దంగల్ విజేత ?

- హ్యాట్రిక్‌పై ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ధీమా
- గెలుపుపై మందుల సామేల్ నమ్మకం
- ఎదురు చూపులకు రేపటితో తెర

తుంగతుర్తి, డిసెంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల దంగల్ ముగిసింది. హోరా హోరా ప్రచారాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు తమ శక్తియుక్తులను శాయశక్తులా వినియోగించారు. తుంగతుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొన్నది. బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్, బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. అరవయేండ్లలో జరుగని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కేవలం పదేండ్లలో చేసిన తీరును, మళ్లీ ఆశీర్వదిస్తే పెండింగ్ పనుల పూర్తిని, చేయబోయే అభివృద్ధిని, రెట్టింపుతో అందించనున్న సంక్షేమాలను వివరిస్తూ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ కాంగ్రెస్ గ్యారెంటీలను వివరిస్తూ గ్రామాలను చుట్టివచ్చారు. విస్తృత ప్రచారాలు, ఎన్నికల సంఘం విజ్ఞప్తుల నేపథ్యంలో చైతన్యవంతులైన ఓటర్లు ఈసారి భారీగా పోలింగ్‌లో పాల్గొన్నారు. దాంతో 2018 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌తో పోల్చితే ఈసారి పోలింగ్ శాతం పెరుగడం గమనార్హం. చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాలే తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ధీమా వ్యక్తం చేయగా కాంగ్రెస్ గ్యారెంటీ హామీలు తనకు 10 వేలకు పైగా మెజార్టీ తెచ్చిపెడుతాయని మందుల సామేల్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఆదివారం చేపట్టనున్న ఓట్ల లెక్కింపుతో విజయహారం ఎవరి మెడను అలంకరించనున్నదో తేలనున్నది.

## మాలధారులకు అన్నదానం

కోదాడ రూరల్, డిసెంబర్ 1 : పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిదానంలో శుక్రవారం దాత కారుమంచి శ్రీనినివాస్‌రావు కుమార్తె లక్ష్మీవర్షిత పుట్టినరోజు సందర్భంగా మాలధారులకు అన్నదానం నిర్వహించారు. సన్నిదానం నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారామ్‌సింగ్, గడ్డం వెంకటసూర్యారెడ్డి, గురుస్వామి రంగారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



అన్నదానం ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రావు దంపతులు

## బీఆర్ఎస్ కార్యకర్తకు నివాళి

అర్వపల్లి, డిసెంబర్ 1 : మండలంలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పిట్టల సైదులు మరణించారు. మృతదేహాన్ని శుక్రవారం ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో ఉప సర్పంచ్ శనిగారపు సుశీలాసత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల నర్సయ్య, రైతు కో-ఆర్డినేటర్ ఈశ్వర్, నాయకులు శ్రీను, భాస్కర్‌రెడ్డి, వెంకన్న, శివ ఉన్నారు.

# కోదాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో పోలింగ్ సరళి



నడిగూడెంలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో వేచిఉన్న మహిళలు(ఫైల్)

నడిగూడెం, డిసెంబర్ 1 : సారత్రిక ఎన్నికల పోలింగ్ నవంబర్ 30న ముగిసిన విషయం తెలిసిందే. కోదాడ నియోజక వర్గంలో పలు మండలాల్లో పోలింగ్ సరళి ఈ విధంగా ఉన్నది. నడిగూడెం మండలంలో 15 గ్రామాలకు గాను 29 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 23,989 మంది ఓటర్లు ఉండగా 21,268 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 10,473 మంది, స్త్రీలు 10,795 మంది ఓటేశారు. పురుషుల కంటే స్త్రీలు 322 మంది అధికంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా 88.66 శాతం పోలింగ్ నమోదైంది. కాగిత రామచంద్రాపురంలో 1,802 మంది ఓటర్లకు గాను 1,629(పురుషులు 817, స్త్రీలు 812) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే కరివిరాలలో 1,408కి గాను 1,265(పురుషులు 629, స్త్రీలు 636) మంది, చెన్నకేశవాపురంలో 1,041మందికి గాను 933(పురుషులు 467, స్త్రీలు 471) మంది, బృందావనపురంలో 1,443 మందికి గాను 1,339(పురుషులు 676, స్త్రీలు 663) మంది, వేణుగోపాలపురంలో 1,182 మందికి గాను 1,082(పురుషులు 537, స్త్రీలు 545), సిరిపురంలో 2,770కి గాను 2,459(పురుషులు 1,208, స్త్రీలు 1,251) మంది, నారాయణపురంలో 1,054 మందికి గాను 920(పురుషులు 440, స్త్రీలు 480) మంది, వల్లాపురంలో 2,795కి గాను 2,424(పురుషులు 1,183, స్త్రీలు 1,241) మంది, చాకిరాలలో 679 మందికి గాను 614(పురుషులు 302, స్త్రీలు 312) మంది, శ్రీరంగాపురంలో 960 మందికి గాను 827(పురుషులు 405, స్త్రీలు 422) మంది, నడిగూడెంలో 3,270 మందికి గాను 2,799(పురుషులు 1,351, స్త్రీలు 1,448) మంది, రామాపురంలో 1,830 మందికి గాను 1,638(పురుషులు 793, స్త్రీలు 845) మంది, ఈకేపేటలో 895 మందికి 804 (పురుషులు 400, స్త్రీలు 404) మంది, తెల్లబెల్లిలో 1,212 మందికి గాను 1,100(పురుషులు 553, స్త్రీలు 547) మంది, రత్నవరంలో 1,648కి గాను 1,435(పురుషులు 717, స్త్రీలు 718) మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకోని వారు 2,721 మంది ఉన్నారు.

### మునగాల పోలింగ్ వివరాలు..

మునగాల : మునగాల మండల వ్యాప్తంగా 44 బూత్‌లకు గాను 35,976 ఓట్లు ఉండగా, 30,976 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.10 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. నేలమర్రి 49వ బూత్‌లో 925 ఓట్లకు గాను 769 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 50వ బూత్‌లో 400కు 350 మంది, 51వ బూత్‌లో 1,133కు గాను 972 మంది ఓటేశారు. వెంకటరామాపురం 52వ బూత్‌లో 849 మందికి 747, తాడువాయి 53వ బూత్‌లో 1,010కి 897 మంది, 54వ బూత్‌లో 917కి 813 మంది, మాధవరంలో 55వ బూత్‌లో 949 మందికి 839, 56వ బూత్‌లో 653 మందికి 566, జగన్నాథపురం 57వ బూత్‌లో 1,093 మందికి 982, నర్సింహులగూడెం 58వ బూత్‌లో 690 గాను 639, 59వ బూత్‌లో 678కి 593, 60వ బూత్‌లో 1,073 మందికి 927, రేపాల 61వ బూత్‌లో 875కి గాను 760 మంది, 62వ బూత్‌లో 857కి గాను 762, సీతానగరం 63వ బూత్‌లో 733కి గాను 597, విజయరాఘవపురం 64వ బూత్‌లో 724కి గాను 615, 65వ బూత్‌లో 652కి గాను 569, కలకోవ 66వ బూత్‌లో 1,106కి గాను 953, 67వ బూత్‌లో 943కి గాను 824, నారాయణగూడెం 68వ బూత్‌లో 1,064కి గాను 943, 69వ బూత్‌లో 584కి గాను 551, మునగాల 70వ బూత్‌లో 799కి గాను 684, 71వ బూత్‌లో 1,182కి గాను 922, 72వ బూత్‌లో 748కి గాను 603, 73వ బూత్‌లో 603కి గాను 515 మంది, 74వ బూత్‌లో 826కి గాను 661, 75వ బూత్‌లో 856కి గాను 600, 76వ బూత్‌లో 490కి గాను 421, గణపవరంలో 77వ బూత్‌లో 604కి గాను 520, 78వ బూత్‌లో 673కి గాను 584, కొక్కిరేణిలో 79వ బూత్‌లో 840కి గాను 730 మంది, తిమ్మారెడ్డిగూడెం 80వ బూత్‌లో 1,057కి గాను 953 మంది, బరాఖత్‌గూడెం 81వ బూత్‌లో 1,063కి గాను 962, 82వ బూత్‌లో 511కి గాను 464, 83వ బూత్‌లో 763కి గాను 677, 84వ బూత్‌లో 512కి గాను 461, కృష్ణానగర్ 85వ బూత్‌లో 782కి గాను 723, ముకుందాపురం 86వ బూత్‌లో 589కి గాను 490, 87వ బూత్‌లో 648కి గాను 545, 88వ బూత్‌లో 953కి గాను 781, కోదండరామాపురం 89వ బూత్‌లో 853కి గాను 713, ఆకుపాముల 90వ బూత్‌లో 1,073కి గాను 906 మంది, 91వ బూత్‌లో 706కి గాను 630 మంది, 92వ బూత్‌లో 1,037కి గాను 896 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### కోదాడ మండలంలో..

కోదాడ రూరల్ : మండలంలో మొత్తం ఓట్లు 29,738 ఉండగా 26,493 ఓట్లు పోలయ్యాయి. అల్వాలపురంలో 441 ఓట్లు ఉండగా 386 ఓట్లు పోలయ్యాయి. అలాగే రెడ్లకుంటలో 1,856కి గాను 1,711, నల్లబండగూడెంలో 2, 549 మందికి 2,207 మంది, మంగలితండాలో 441కి గాను 386, చిమిర్యాలలో 1,644కి గాను 1,433, దొరకుంటలో 2,668 మందికి గాను 2,313, కాపుగల్లులో 3,943కి గాను 3,562, కూచిపూడిలో 2,021కి గాను 1,817, కూచిపూడితండాలో 543 మందికి గాను 472, అడ్లూరులో 745కి గాను 667, గుడిబండలో 3,595కి గాను 3,193, తొగర్రాయిలో 2,515 మందికి గాను 2,157, ఎర్రవరంలో 1,214కి గాను 1,077, రామలక్ష్మీపురంలో 961కి గాను 922, భీక్యాతండాలో 1,075 మందికి గాను 986, గణపవరంలో 3,527 మందికి గాను 3,204 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### చిలుకూరు మండలంలో 88 శాతం పోలింగ్

చిలుకూరు : మండలంలో మొత్తం 31,955 ఓటర్లకు గాను 28,270 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో పురుషులు 15,551 మందికి 13,657 మంది, స్త్రీలు 16,404 మందికి గాను 14,613 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 88.46 శాతం పోలింగ్ నమోదైంది.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ


తిరుమలగిరి, డిసెంబర్ 1 : ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, సురక్షితం కాని లైంగిక చర్యలు, రక్త మార్పిడి వల్ల సోకుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. మండల కేంద్రంలో ప్రాథిమిక వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హెచ్ఐవీ భారిన పడిన వారు ఏఆర్‌టీ సెంటర్‌లో మందులు వాడితే తమ జీవిత కాలం పెంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ వందన, సీహెచ్ఓ బిచ్చానాయక్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




తిరుమలగిరిలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

## పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

తిరుమలగిరి, డిసెంబర్ 1 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పేరం కుమార్, శీల మల్లేశ్ శుక్రవారం పాఠశాలకు ప్రింటర్‌ను బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్‌కు ప్రింటర్ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు


**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేట వారి సమక్షములో**

**O.S.No. 166/2013**

ఆంధ్రా బ్యాంక్ (యూనియన్ బ్యాంక్‌తో సమ్మిళితమైనది) సూర్యాపేట, చీఫ్ మేనేజర్ ద్వారా ...వాది

మరియు

ఎస్. సత్యనారాయణ (మరణించినందున) మరియు ఇతరులు ...ప్రతివాదులు

టు:
ఎస్. దేవేందర్ రావు,
తండ్రి లేటు శ్రీ సూరినేని సత్యనారాయణ
వయస్సు: మేజర్, నివాసం: జి. కొత్తపల్లి గ్రామం
నూతనకల్ మండలం

ఇందుమూలముగా మీకు తెలియచేయునది ఏమనగా, పైన తెలిపిన వాది మీపై డబ్బులు రాబట్టుకొనుటకై మార్టిగేజు దావా వేసినారు. ఇట్టి కేసు వాయిదా ది. 18-12-2023న ఉదయం 10.30 గంటలకు కలదు. కావున మీరు వ్యక్తిగతముగా లేక న్యాయవాది ద్వారా సదరు తేదీన హాజరై మీ అభ్యంతరములు/ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో కోర్టువారు తదుపరి చర్యలు చట్ట ప్రకారముగా తీసుకొందురు.

**(కోర్టువారి అనుమతితో)**

**సం/- జె. శశిధర్, బిఎస్‌సి, ఎల్‌ఎల్‌బి**
వాది తరపు న్యాయవాది
సూర్యాపేట